ఆరు నెలలుగా కిరాయి లేదు

- మూడు నెలలుగా వేతనాలూ లేవు..
- యజమానుల నుంచి మాట పడలేక సొంత డబ్బులతో అద్దె చెల్లింపులు
- రామగుండంలో అంగన్‌వాడీల నిర్వహణపై అలసత్వం

కోల్‌సిటీ, మే 14: అంగన్‌వాడీల ఆవేదన అంతా ఇంత కాదు. ఆరు నెలలుగా కేంద్రాలకు సంబంధించిన కిరాయి డబ్బులు రావడం లేదు.. మూడు నెలలుగా జీతాలూ సరిగా ఇవ్వడం లేదు. అద్దె భవనాల యజమానుల నుంచి మాటలు పడలేక సొంత డబ్బులతో కిరాయి చెల్లిస్తూ నెట్టుకొస్తున్నారు. రామగుండం ప్రాజెక్టు పరిధిలో దాదాపు 150 వరకు అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, ఇందులో కార్పొరేషన్ పరిధిలో 130 వరకు ఉంటాయి. మాతా శిశు మరణాలను తగ్గించడంతో పాటు చిన్నారులకు ప్రాథమిక విద్య అందించే లక్ష్యంతో ఈ అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తుంటాయి. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషక పదార్థాలు అందించడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నిర్వహణకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇస్తుంటాయి. కేవలం పిల్లలకు ప్రాథమిక విద్య అందించడమే గాకుండా ప్రతి రోజూ పోషక పదార్థాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల వివరాలు సేకరించడం, తదితర అధికారిక కార్యక్రమాల్లో కూడా అంగన్‌వాడీ టీచర్ల సేవలను వినియోగిస్తుంటారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా అద్దెలు, నెల నెలా వేతనాలు పెంచడం తోపాటు పనితీరు కనబర్చిన కేంద్రాలకు పక్కా భవనాలు కూడా నిర్మించాయి. ప్రస్తుతం రామగుండంలో కొన్నింటికి మాత్రమే పక్కా భవనాలు ఉండగా మిగతా కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఒక్కో సెంటర్‌కు ఎంత లేదనుకున్న నెలకు రూ.4 వేలు కిరాయి, విద్యుత్, నల్లా బిల్లులు కలుపుకొని మొత్తంగా నెలకు రూ.5వేల దాకా చెల్లించాల్సి ఉంటుంది. రామగుండం ప్రాజెక్టు పరిధిలో ఉన్న దాదాపు 150 అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ప్రస్తుతం భారంగా మారిందని అంగన్‌వాడీ టీచర్లు ఎవరికీ చెప్పుకోలేక మానసిక ఆందోళన చెందుతున్నారు. నిత్యం పని ఒత్తిళ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఆరు నెలల నుంచి అద్దె డబ్బులు విడుదల చేయడంలో జాప్యం జరుగుతున్నది. దీంతో అంగన్‌వాడీ టీచర్లే తమ వేతనాల నుంచి అద్దెలు చెల్లిస్తూ వస్తున్నారు. ఇప్పుడు అదీ చెల్లించలేని పరిస్థితి నెలకొంది. మూడు నెలలుగా వేతనాలు సరిగా రాక అద్దె చెల్లింపులు భారంగా మారినట్లు తెలుస్తున్నది. ఇన్నాళ్లూ వచ్చిన వేతనాలు కుటుంబ పోషణకే సరిపోగా, ఇప్పుడు అద్దెలు ఎలా చెల్లించడం అంటూ తలలు పట్టుకుంటున్నారు. అద్దె భవనాల యజమానుల నుంచి ఒత్తిళ్లు పెరగడంతో కొంతమంది టీచర్లు అప్పులు తెచ్చి కిరాయి చెల్లించాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అసలే ఇరుకు భవనాలు, అరకొర వసతులతో నెట్టుకొస్తున్న టీచర్లకు ఇప్పుడు వాటి నిర్వహణ కష్టతరంగా మారిందని టీచర్లు, ఆయాలు ఆవేదన చెందుతున్నారు.

గోదావరిఖనిలోని అంగన్‌వాడీ కేంద్రం

ఈ నెలలో క్లియర్ చేస్తాం

రామగుండం ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దె సొమ్ము విడుదల చేయడంలో ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమే. 3 నెలల నుంచి జీతభత్యాలు కూడా పడలేదు. కానీ, ఈ నెలలో అద్దె బకాయిలు, వేతనాలు పూర్తిగా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నాం. త్వరలోనే బకాయిలు ఖాతాల్లో వేస్తాం.

- రవూఫ్ ఖాన్, జిల్లా సంక్షేమాధికారి

అంగన్‌వాడీ టీచర్లపై ఆర్థిక భారం

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అంగన్‌వాడీ టీచర్లపై ఆర్థిక భారం పడుతున్నది. కొద్ది నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు చెల్లించలేని పరిస్థితి రావడం దురదృష్టకరం. రామగుండం ప్రాజెక్టు పరిధిలో దాదాపు అన్ని కేంద్రాలు ఇరుకు గదుల్లాంటి అద్దె ఇళ్లలో కొనసాగుతున్నాయి. పిల్లలకు ప్రాథమిక విద్య అందించటమే గాకుండా ప్రభుత్వ కార్యకలాపాల్లో కూడా అంగన్‌వాడీ టీచర్ల సేవలను వినియోగించుకుంటూ వేతనాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాకే ఇలాంటి పరిస్థితి నెలకొన్నది. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని వెంటనే వేతనాలు, అద్దె బకాయిలు చెల్లించాలి.

మద్దెల దినేశ్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు

ఈవీఎంల తరలింపు ప్రక్రియ పూర్తి

రామగుండం సీపీ ఎం శ్రీనివాస్

స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంను భద్రపరుస్తున్న జిల్లా కలెక్టర్

రామగిరి, మే 14: స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంల తరలింపు ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. జేఎన్‌టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎం యంత్రాల తరలింపు ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పరిశీలించారు. మంథని, పెద్దపల్లి, రామ గుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భద్రప రిచామని తెలిపారు. ఈవీఎంలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తరలించామని తెలిపారు. సహాయ ఎన్నికల అధికారులు జే అరుణ శ్రీ, దివా కర, గంగయ్య, హనుమా నాయ క్, ఏసీపీలు, సీఐలు, ఆర్డీవో, తహీల్దార్లు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి పోలింగ్ బూత్ దగ్గర పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చామని తెలిపారు. ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉందని, ఈవీఎంల భద్ర త కోసం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈమేరకు మండలంలోని సెంటినరీకాలనీలో గల జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల దగ్గర 144 సెక్షన్ అమలు చేస్తున్నామనీ, స్థానిక పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వు కేంద్ర బలగాలు వద్ద పహారా కాస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్ని ప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచామని, 24 గంటల పాటు సాయుధ రక్షణ ఉంటుందనీ, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఏసీపీ పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలతోపాటు సిబ్బంది 24 గంట లు విధులు నిర్వహిస్తారని అన్నారు. సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ రమేశ్ ఉన్నారు.

జేఎన్‌టీయూ పరిసరాలను పరిశీలిస్తున్న రామగుండం సీపీ శ్రీనివాస్

'కార్పొరేట్'లో ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లిరూరల్, మే 14: 2024-25 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు అత్యుత్తమ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నాగైలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2024 లో ఎస్సెస్సీలో 7.0 జీపీఏ గ్రేడు పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో, బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదివిన విద్యార్థులు కూడా అర్హులేనని పేర్కొన్నారు. ఈనెల 30 వరకు ఎస్సెస్సీ ఉత్తీర్ణత మెమో, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, బ్యాంకు పాసు బుక్కు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బోనోఫైడ్ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులు జతపరిచి, http:// telanganaepass. cgg.gov. in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేయాలని వెల్లడించారు. ఈపాస్‌లో దర ఖాస్తు సమయంలో మూడు ప్రాధా న్యత కళాశాలలు మాత్రమే ఎంపిక చేసుకోవాలని, ప్రక్రియ ముగిసిన అనంతరం ఈపాస్ విధానంలో విద్యార్థుల ఎంపిక పూర్తి చేసి, కళాశా లలు కేటాయించనున్నట్లు తెలి పారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పెద్దపల్లి పార్లమెంట్‌లో 67.87 శాతం పోలింగ్

- అత్యధికంగా ధర్మపురి నియోజకవర్గంలో 73.34 శాతం..
- అత్యల్పంగా మంచిర్యాలలో 60.84 శాతం

పెద్దపల్లి, మే 14(నమస్తే తెలంగాణ): ఈనెల 13న లోక్ సభ సాధారణ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు అయినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఆర్వో, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2, 57,192 మంది ఓటర్లు ఉండగా, 1,83, 482 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 71.34 శాతం ఓటింగ్ నమోదు అయిందన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2, 19, 723 మంది ఓటర్లకు గాను, 1,35,330 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 61.59 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2,39,699 మంది ఓటర్లు ఉండగా, 1,67,750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 69.98 శాతం పోలింగ్ నమోదు పేర్కొన్నారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2,30,786 మంది ఓటర్లు ఉండగా, 1, 69, 258 ఓట్లు పోల్ కాగా 73.34 శాతం పోలింగ్ నమోదైందన్నారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 1, 93, 778 మంది ఓటర్లు ఉండగా, 1,32,787 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 68.53 శాతం, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక లక్షా 76 వేల 514 మంది ఓటర్లు గానూ, ఒక లక్షా 25 వేల 255 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 70.96 శాతం, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 78 వేల 738 మంది ఓటర్లు ఉండగా, 1,69,591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 60.84 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు ఉండగా, 10 లక్షల 83 వేల 453 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 67.87 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న జితేందర్‌రావు

బీఆర్ఎస్ నేత జితేందర్‌రావుకు శుభాకాంక్షల వెల్లువ

ధర్మారం, మే 14: బీఆర్ఎస్ సీనియర్ నేత పూస్కూరు జితేందర్ రావుకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంగళవారం రాత్రి ధర్మారంలోని ఆయన స్వగృహంలో పార్టీ నాయకులు జితేందర్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు,అభిమానుల మధ్య ఆయన కేక్ కట్ చేశారు ఆయనకు పలువురు బర్త్‌డే విషెస్ తెలియజేశారు. ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు ఆవుల వేణు, దేవి రాజారాం, ఎండి అఫ్రోజ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లాల వద్దకు తునికాకును తీసుకవచ్చిన కూలీలు

తునికాకు కల్లాలను సద్వినియోగం చేసుకోండి

ముత్తారం, మే 14: మండలంలో రెండు సెక్షన్ల కింద ఏర్పాటు చేసిన తునికాకు కల్లాలను సద్వినియోగం చేసుకోవాలని బేగంపేట అటవీ శాఖ సెక్షన్ అధికారి నర్సయ్య తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్లాలను మంగళవారం ప్రారంభించారు. ముత్తారం ఏ3 సెక్షన్ పరిధిలో అడవి శ్రీరాంపూర్, ముత్తారం బీ4 సెక్షన్ పరిధిలో కేశనపల్లి, దరియాపూర్, హరిపురం, మచ్చుపేట, పారుపల్లి, మైదబండ గ్రామాల్లో ఈ కల్లాలను ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. బీట్ ఆఫీసర్ పవన్ పాల్గొన్నారు.

భగీరథ మహర్షి జయంతి వేడుకలు

వీణవంక, మే 14: మండలంలోని వల్భాపూర్, శ్రీరాములపేట గ్రామాల్లో మంగళవారం భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సగర సంఘం ఆధ్వర్యంలో నాయకులు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నలబాల భిక్షపతి, సమ్మయ్య, సాగర్, మధు, కాటిపల్లి బాబు, స్వామి, ఐలయ్య, ఏరుకొండ ప్రసాద్, దేవునూరి శ్రీనివాస్, మేకల నవీన్, కురిమిల్ల తిరుపతయ్య, కురిమిల్ల రాజయ్య, సగర సంఘం కులస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల పత్రాల పరిశీలన

రామగిరి, మే 14: లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటిం గ్ కేంద్రం స్ట్రాంగ్ రూములలో ఈవీఎంల తరలింపు అనంతరం సా ధారణ ఎన్నికల పరిశీలకులు రావీష్ గుప్తా తో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ పత్రాలను పరిశీలించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హ క్కు వినియోగించుకున్నారని ప్రతి పోలింగ్ కేం ద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఈవీఎంలను రిసెప్షన్ సెంటర్లకు అక్కడ నుంచి స్ట్రాంగ్ రూములకు తరలించామన్నారు. అదనపు కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్, జే.అరుణ శ్రీ, దివాకర్, హనుమానాయక్, లింగయ్య, చంద్రకళ తదితరులున్నారు.

సీపెట్ శిక్షణను ప్రారంభించిన ఈడీ

జ్యోతినగర్, మే 14: ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(సీపెట్)లో ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల నిరుపేద యువతకు చేపడుతున్న ఆరు నెలల ఉచిత వృత్తి శిక్షణను మంగళవారం హైదరాబాద్‌లోని సీపెట్‌లోఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్‌పాండు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం శిక్షణ అభ్యర్థులకు కిట్లు అందజేశారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ప్లాస్టిక్, పాలిమర్ పరిశ్రమల్లో ఉపాధి లభించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, సీపెట్ అధికారులు ఉన్నారు.

రామగిరి ఖిల్లాకు నిధులు కేటాయించండి


పెద్దపల్లి : డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి/మంథని/రామగిరి/ కమాన్‌పూర్, మే 14: మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడకు వెళ్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే ఎమ్మెల్యేలు విజయరమణారావు డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. మంథని లోని పాత పెట్రోల్ బంక్ రస్తా వద్ద శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. కార్య క్రమంలో నాయకులు నూగిళ్ల మల్లయ్య, ఉప్పు రాజు, సునీల్, మహేందర్, తదితరుల పాల్గొన్నారు. పర్యాటక క్షేత్రమై న రామగిరి ఖిల్లాకు నిధులు కేటా యించాలని యూత్ కాంగ్రెస్ నాయ కులు దశరథం విన్నవించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌తో కలిసి రామగిరి ఖిల్లా చరిత్ర గురించి వివరించారు. నాయ కులు సందెల కుమార్, మాదాసు శ్రీనివాస్, ఒజ్జ శ్రీనివాస్, గంధం రమే శ్, రాజేశం, రాయమల్లు, శ్రీరాముల కుమార్, మోహన్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు. కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద డిప్యూటీ సీఎంకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు స్వాగతం పలికారు.

నర్సయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

నర్సయ్య మరణం దళిత ఉద్యమానికి తీరని లోటు

కోల్‌సిటీ, మార్చి 14: దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బందెల నర్సయ్య అకాల మృతి దళిత ఉద్యమానికి తీరని లోటని డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రాజారత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేశ్ అన్నారు. రామ గుండం నగర సమితి కార్యదర్శి ఎర్రల రాజయ్య అధ్యక్షతన మంగళవారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. సాధారణ పేద కుటుంబంలో జన్మించిన సింగరేణి ఉద్యోగం చేస్తూనే సింగరేణి కార్మికోద్యమంలో పాల్గొని యూనియన్‌ను బలోపేతం చేసి కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం చేశాడని గుర్తు చేశారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా దళిత ఉద్యమానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్‌కుమార్, ప్రీతం, జగదీశ్, కుమారస్వామి తదితరులున్నారు.

ఓసీపీ-3 ప్రాజెక్టును సందర్శించిన డైరెక్టర్ శ్రీనివాస్

ప్రాజెక్టులోని పని స్థలాలను పరిశీలిస్తున్న డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, మే 14 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టును మంగళవారం సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్‌అండ్‌పా) ఎన్‌వీకే శ్రీనివాస్ సందర్శించారు. ప్రాజెక్టులో ఓబీ పనులు నిర్వహిస్తున్న ఆర్‌వీఆర్ కంపెనీకి కేటాయించిన ఓబీ ఉత్పత్తి పెరుగుదలకు చేపట్టవలసిన విషయాలపై సంబంధిత ఓబీ కాంట్రాక్టర్, సింగరేణి అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం దగ్గర పడుతున్న క్రమంలో రాబోయే రోజుల్లో ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఎలాంటి అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అందుకుగాను ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయన వెంట జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, గని మేనేజర్ డీ. రమేష్, సర్వే అధికారి నర్సింగరావు తదితరులు ఉన్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

- పర్మినెంటు సంఘం అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ధర్నా

పాలకుర్తి, మే 14: బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పర్మినెంటు కార్మికసంఘం అధ్యక్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డి, పలువురు కార్మికులు కర్మాగారం ఎదుట ధర్నా చేశారు. ప్రస్తు తం ఉన్న కాంట్రాక్టు కార్మికసంఘం రెం డేళ్ల పదవీకాలం పూర్తియినా యాజమా న్యం ఇప్పటి దాకా ఎన్నికలు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు కార్మికసంఘం పదవీకాలం పూర్తి అయిన కార్మికులను మభ్యపెడుతు కొనసాగుతున్నారని, యా జమాన్యం సత్వరం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, జూన్ 10 వరకు నిర్వహిస్తామని కర్మాగారం హెచ్ఆర్ వైస్‌ప్రెసిడెంట్ గోవిందరావు హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆందోళనలో పర్మినెంటు కార్మికంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ పర్వతేణి శ్రీనివాస్, కార్మికులు నగునూరిరమేష్, బొడ్డురాములు, సతీష్, రాజు, గట్టయ్య, వెంకటేష్, ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులపై మొసలి కన్నీరు

కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్నికలకు పర్మినెంటు యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి ధర్నా పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని, కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం కర్మాగారం ఆవరణలో కార్మికులతో సమావేశమై, తమ పదవీకాలంలో కాంట్రాక్టు కార్మికులకు జరిగిన పనుల అగ్రిమెంటు పేపరును కార్మికుల ముం దుంచారు.16 మంది కాంట్రాక్టుకార్మికులకు గ్రేడ్ ప్రమోషన్, 39మంది లోడింగ్ కార్మికులకు వేజ్‌బోర్డు అర్హర్లు, ఇన్‌స్టాల్‌మెంట్ లేకుండా దీపావళి బోనస్ ఇప్పిం చినట్లు తెలిపారు. 25 మంది కాంట్రాక్టు కార్మికులకు బేసిక్ ఇవ్వడానికి యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. 50 మందికి సెమీ స్కిల్డ్ నుంచి స్కిల్డ్ వర్కర్‌గా పదోన్నతి ఇప్పించినట్లు తెలిపారు. కేశోరాం కాంట్రాక్టు కార్మికులను అప్రాటల్ కాంట్రాక్టు కార్మికులు అని చులకగాన చూసిన కార్మికనాయకులు ఇప్పుడు వచ్చ మొసలికన్నీరు కార్చడంపై అగ్రహం వ్యక్తంచేశారు. గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజ య్య, దాడి పొచమల్లు, మల్కుల రాజేశం, తిప్పని శ్రీనివాస్, సూర సంతోష్, ఎరుకల మల్లయ్య, దామోదర్ రెడ్డి,గాలిపెల్లి తిరుపతి, సంపత్, శ్రీనివాస్, కలవేణ స్వామి, రాజు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ అనుమానాస్పద మృతి

జూలపల్లి, మే 14 : జూలపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు పాటకుల నర్సయ్య (48) అనుమానాస్పదంగా మృతి చెందడం కలకలం రేపింది. ఎస్ఐ శ్రీధర్, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 2003 మార్చిలో జరిగిన ఉప ఎన్నికల్లో నర్సయ్య టీఆర్ఎస్ తరపున పోటీ చేసి జడ్పీటీసీగా గెలుపొందారు. కొన్నేళ్లుగా నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటూ ఒంటరిగా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 9న రాత్రి ఇంట్లో ఒంటిపై తీవ్ర గాయాలై అపస్మారక పరిస్థితిలో పడి ఉన్నాడు. మరుసటి రోజు ఉదయం గ్రామానికి చెందిన అమరగాని రామకృష్ణ, సందుగుల భూపతి నర్సయ్యకు గాయాలై ఇంట్లో పడి ఉన్నట్లు పాటకుల సతీశ్‌కు చెప్పగా, వెంటనే చికిత్స కోసం అతడిని కరీంనగర్‌కు తరలించారు. అక్కడి నుంచి ప్రతిమ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ నర్సయ్య సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు నర్సయ్యను కొట్టి ఇంట్లో పడేసి ఉంటారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. శరీరంపై కాల్చిన గాయాలున్నాయనీ, విచక్షణారహితంగా కొట్టి హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. మిస్టరీ చేధించడానికి పోలీసులు అన్ని కోణాల్లో పరిశోధిస్తున్నారు. మృతుడి అన్న ఓదెలు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

బావిలో పడి కాపరి మృతి

జూలపల్లి, మే 14 : అబ్బాపూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి